# మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై టూ టౌన్ పోలీస్

**మిర్యాలగూడ నవభూమి జూలై 27:-** మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో రాష్ట సీఎం ఎ.రేవంత్రెడ్డి పైన అసత్య, నిరాధార ఆరోపణలు చేసినందుకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం అజహరుద్దీన్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ, దమ్ముంటే తాను చేసిన మాటలకి కట్టుబడి నిరూపించాలని లేని యెడల తెలంగాణలో ఎక్కడికి వెళ్లిన అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్టంలో గతంలో ఎప్పుడు చూడని అభివృద్ధి రేవంతన్న ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నాడు అని విమర్శించాడు. ఖబర్దార్ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ సిఎంకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. లేకుంటే రోడ్ల మీద తిరగనివ్వమని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ పర్వేజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నామ అజయ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు నాగునాయక్, సల్మాన్, సతీష్ నాయుడు, మాడ్గులపల్లి మండల అధ్యక్షులు చింతకాయల సురేష్ యాదవ్, పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, అశోక్, అజయ్, వేములపల్లి మండల ఉపాధ్యక్షులు చంటి పాల్గొన్నారు.



## బైకుపై ఒక్కడే... పారిశుధ్య పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

### నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు





**మిర్యాలగూడ నవభూమి, జూలై 27:-** సహాయకులు, మంది మార్బలం లేకుండా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మంది మార్బలం, అధికారగణం, నాయకులు లేకుండా ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో మోటార్ సైకిల్ పై ఆదివారం పారిశుధ్య పనులు పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణ సంపూర్ణ పారిశుధ్యం కోసం పట్టణంలోని ప్రధాన రహదారిపై పారిశుధ్య పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మున్సిపల్ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక, స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పట్టణంలోని ప్రధాన రహదారులపై నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ బైక్ పై పట్టణంలోని పలుచోట్ల సందర్శించి పనులను పర్యవేక్షించి పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. వర్షాకాలం అపరిశుభ్రత వల్ల అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు మరింత వేగంగా మెరుగ్గా నిర్వహించాలని ఆయన కోరారు. వీధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆయన కోరారు.

## యుఎస్ఏ ఆర్థిక సహాయంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 150 మంది దివ్యాంగులకు కృత్రిమ పాదాల అందజేత



**మిర్యాలగూడ నవభూమి, జులై 27:-** రోటరీ క్లబ్ మిర్యాలగూడ,ఏకం యూఎస్ఏ సహకారంతో రోటరీ క్లబ్, ఖమ్మం( రోటరీ ట్రస్ట్) ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఆదివారం ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి ఉచితంగా కృత్రిమ పాదములు ఇచ్చేందుకు శిబిరం నిర్వహించారు. దివ్యాంగులు 150 మందికి కృత్రిమ పాదాలు అందజేశారు. కార్యక్రమం లో రోటరీ క్లబ్ చైర్మన్ రేపాలఅంతయ్య, రోటరీ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు రాయపూడి భవాని, సీనియర్ సభ్యులు, క్లబ్ సభ్యులు గౌరు దయాకర్, కుక్కడపు రామ్మూర్తి, రంగా హరినాథ్, మాధవరపు సుబ్రహ్మణ్యం, ఇన్నర్ వీల్ కార్యవర్గ సభ్యులు, మిల్లర్లు పాల్గొన్నారు.

## యువతకు అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడు

**మిర్యాలగూడ నవభూమి జూలై 27:-** మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త, మిస్సైల్ మెన్ ఏపీజే అబ్దుల్ కలాం నేటి యువతకు ఆదర్శప్రాయుడని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ జె.రాజు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, దాసరాజు జయరాజులు అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆదివారం మిర్యాలగూడలోని ఎంఆర్పిఆర్ స్మారక గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా, మిస్సైల్ మెన్ గా అనేక రకాల అత్యాధునిక టెక్నాలజీ కలిగిన ఆయుధాలను తయారు చేయించి దేశానికి అందించారని చెప్పారు. అబ్దుల్ కలాం నిత్యవిద్యార్థిగా అనేక అంశాలు తెలుసుకొని యువతను సన్మార్గంలో నడిపించారని గుర్తు చేశారు. దేశవిదేశాలలో నూతన విధానాలు, ఆవిష్కరణలు చేసి యువత సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి జక్క నాగేశ్వరరావు యాదవ్, బీసీ నాయకులు నేతినేతి వెంకన్న యాదవ్, శ్రీనునాయక్, దుర్గయ్య, అనిల్, సునీల్, సైదులు, రవి, శివచరణ్ రెడ్డి, సతీష్, వినయ్ పాల్గొన్నారు.



# ఏడాది క్రితం అదృశ్యం..నేడు ప్రత్యక్షం..

- ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అడ్రస్ కనుక్కున్న ఎస్ఐ నరేష్
- ఇతర దేశానికి వెళ్లిన వ్యక్తిని ఇండియాకు రప్పించిన వైనం
- ఆచూకీ కోసం పోలీసుల ఆరు నెలల కష్టం



**గరిడేపల్లి నవభూమి** గరిడేపల్లి మండలం కుతుబ్షా పురం గ్రామంలో గత ఏడాదది క్రితం అదృశ్యమైన వ్యక్తిని ఆరు నెలల పాటు కష్టపడి గరిడేపల్లి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు బృందం సంబంధిత వ్యక్తి ఆచూకీ ని తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఆదివారం అప్పచెప్పారు. గరిడేపల్లి మండలం కుతుబ్షా పురం గ్రామానికి చెందిన షేక్ జాన్ సైదులు కోదాడలో నివాసం ఉంటూ లారీ డ్రైవర్గా పనిచేస్తున్నారు. ఏడాది క్రితం భార్య అత్తమామలతో గొడవ జరిగి భార్యని విభేదించి కుతుబ్ షా పురం గ్రామంలో ఉంటున్నారు. అక్కడ నుంచి లారీ డ్రైవర్గా పనిచేస్తూ ఇతర రాష్ట్రాలకు సమీప దేశాల్లో వివిధ ప్రాంతాలకు వెళ్తున్నా డు. ఈ క్రమంలో మరోసారి భార్య అత్తమామలతో గొడవ జరిగి ఎవరికి చెప్పకుండా లారీలో లోడును దించేందుకు భూటాన్ దేశానికి వెళ్లి అతను అక్కడే ఉండిపోయి లారీని మరో డ్రైవర్తో పంపించాడు. తరచూ లారీ లోడ్లు తీసుకుని భూటాన్ పరిసర ప్రాంతాలకు వెళ్తుండడంతో అక్కడ వ్యక్తులతో పరిచయమైంది. దీంతో వారి సహకారంతో అక్కడ మొక్కజొన్న ఫ్యాక్టరీలో పనిచేస్తూ జీవనం సాగించాడు. భర్త కనిపించకపోవడంతో భార్య ఆస్మా గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఫిర్యాదు చేసింది. పోలీసులు షేక్ జాన్ సైదులుపై మిస్సింగ్ కేస్ నమోదు చేశారు. ఇక అక్కడి నుంచి జాన్ సైదులు సమాచారం కోసం గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆరు నెలలుగా కష్టపడ్డారు. సదరు జాన్ సైదులు నెలకు ఒక సిమ్ మారుస్తుండటం, భూటాన్ దేశంలో సెల్ పనిచేయకపోవడంతో ఆచూకీ కనుగొనడం కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా గరిడేపల్లి ఎస్సై చాకచక్యంగా జాన్ సైదులును ఇండియాకు రప్పించారు. గత 20 రోజుల క్రితం జాన్ సైదులు హైదరాబాద్కు చేరిన విషయం గుర్తించిన ఎస్సై నరేష్ అతని కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఇక హైదరాబాదులో అతని ఆచూకీ కోసం తమ సిబ్బందితో గాలించి ఎట్టకేలకు పట్టుకుని గరిడేపల్లి పోలీస్ స్టేషన్కి తీసుకొచ్చారు. జాన్ సైదులు కుటుంబ సభ్యులు, భార్య ఆస్మా, సోదరులు ఎస్.కె జానీ బాబాను పిలిపించి వారికి అప్పగించారు. ఎస్ఐ చలికంటి నరేష్ తో పాటు గరిడేపల్లి పోలీస్ సిబ్బంది నగేష్, విష్ణు, వెంకటేశ్వర్లు ఈ కేసులో కీలక పాత్ర పోషించారు.

### గ్రామ పాలనాధికారి, లైసెన్సుడు

# సర్వేయర్ల పరీక్ష ప్రశాంతం

- అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా పకడ్బందీగా తనిఖీ
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలి
- గంట ముందు నుంచే అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, జూలై 27(నవభూమి ప్రతినిధి):** జిల్లాలో గ్రామ పాలనాధికారి, లైసెన్సుడు సర్వేయర్ల ఎంపిక కోసం రాత పరీక్ష ప్రశాంత వాతావరణంలో మొదలైనట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష కోసం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి, హాజరు వివరాలు తెలుసుకున్నారు. పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగా 1 గంట వరకు కొనసాగింది. గంట ముందు నుంచే అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతించారు. అలాగే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా పకడ్బందీగా తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పాలనాధికారి, లైసెన్సుడు సర్వేయర్ల పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిపిఓ పరీక్ష కోసం మొత్తం 62 మంది అభ్యర్థులకు గానూ, 55 మంది హాజరయ్యారని, ఏడు మంది గైర్హాజరయ్యారని చెప్పారు. అదేవిధంగా లైసెన్స్ సర్వేయర్ పరీక్ష కోసం 112 మంది అభ్యర్థులకు గానూ 100 మంది హాజరయ్యారని, 12 మంది గైర్హాజరయ్యారని చెప్పారు. అయితే లైసెన్సుడు సర్వేయర్ల కోసం మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు మరో పరీక్ష జరగనుంది. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏడి సర్వే బాలకృష్ణ, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర






రెవెన్యూ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సగరుల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు

- సగర్లను బీసీ డీ నుంచి బీసీ ఏలకు మార్చాలి
- సగర కళ్యాణ మండపం నిర్మాణం చేసే బాధ్యత నాది
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి

**వనపర్తి, జూలై 27(నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్ లో జిల్లా సగర సంగం ప్రమాణ స్వీకారంలో ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే మెఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లాల చిన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ మాట్లాడుతూ సాగరులను బీసీ డీ నుండి బీసీ ఏలకు మార్చేలా కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సాగర్ ఎమ్మెల్యేలను కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సంఖ్యలో సర్పంచులు మరియు ఎంపిటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసి సీట్లు కేటాయించాలని కోరారు. మొదటగా జిల్లా సగర సంగం అధ్యక్షుడిగా ఎన్నికైన మోడల తిరుపతయ్య సాగర్ నీ ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. మరియు ప్రధాన కార్యదర్శి కోశాధికారిని కూడా సన్మానించారు. ఈ సమావేశం ఉద్దేశించి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ బీసీ డీ నుంచి బీసీలకు మార్చే విధంగా ముఖ్యమంత్రితో చొరవ తీసుకొని కృషి చేస్తానని తెలిపారు. వనపర్తి నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పైన భగీరథ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరుల ప్రాతిపదికన సీట్లో కేటాయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనపర్తి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మా నియోజకవంర్గంలో అధిక సంఖ్యలో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు మరియు జెడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్ లకు అవకాశం కల్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా సగర సంగం అధ్యక్ష కార్యదర్శులను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న







సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర శారదగా మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పాన్గల్ మండల్ టిఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్, తదితరులు సాగర్ లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూదాన్పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 27** భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన మొగిలి పాక మైసమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా. ఆదివారం మృతదేహాన్ని మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్ సందర్శించి మృతురాలికి నివాళులు అర్పించారు .అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బండి దయాకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతులకు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొగిలిపాక సంతోష్ బి ఆర్ ఎస్ నాయకులు రేవల్లి అశోక్ మొగిలిపాక యాదగిరి మొగిలి పాక మహేష్ మొగిలిపాక ఇస్తారు శీను తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారత 10వ జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలి



**మిర్యాలగూడ నవభూమి, జూలై 27:-** దేశంలో మొదటిసారిగా ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు ఆగస్టు 7న ప్రకటించిన సందర్భంగా గోవా రాష్ట్రంలో పెద్ద ఎత్తున అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఆదివారం గోవా యూనివర్సిటీలో మహాసభ పోస్టర్లను విడుదల చేసి అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో మేమెంతో మాకంత వాటా దక్కాలని, దేశవ్యాప్తంగా తక్షణమే బిసి కులగణన నిర్వహించి జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని బీసీ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మకు పంపించిన ఆర్డినెన్స్ ను గవర్నర్ బీసీలపై సానుకూల దృక్పథంతో నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్, మహేష్ కుమార్, హరి, నవీన్, ఆదిత్య, శివశంకర్, నాగరాజు, చంటి, అంజి రాజు, లోకేష్, అఖిల్, శివ, సాయి పాల్గొన్నారు.

## భారత రత్న అబ్దుల్ కలాం వర్ధంతి




**మహాదేవపూర్, జులై 27, నవభూమి** భారత అణుపితా మహుడు మాజీ రాష్ట్రపతి భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి సంధర్బంగా మహాదేవపూర్ మండల ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉప అధ్యక్షుడు అమీన్ నివాళులు అర్పించారు. మహాదేవపూర్ మండల అధ్యక్షుడు ముజాహిద్ మరియు కార్యదర్శి ఖమర్ పాషా తో కలిసి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ అజ్మత్ అలీ, మైనార్టీ ప్రెసిడెంట్ సాజిద్ అలీ, ముస్లిం సోదరులు ఇర్షాద్ కురైషి, ఇంతియాజ్ బేగ్, రెహ్మాన్ ఖాన్, సయ్యద్ షమీమ్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**వనపర్తి, జూలై 27(నవభూమి ప్రతినిధి):** పెబ్బేరు పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో 2007బి08 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని నేటికీ 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తరగతిలోని పూర్వ విద్యార్థులందరూ కలసి ఆదివారం పట్టణంలోని పిఎన్ఆర్ పంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు అందరూ కలుసుకొని మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసుకుని సరస్వతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమాలు, ఉపన్యాసాలు పూర్తిచేసుకుని 2007 నుండి జరిగినటువంటి అనుభవాలను జ్ఞాపకాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులు అందరూ మిఠాయిలు తినిపించుకొని సంతోషాలను పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని సంతోషంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రవీందర్, రాధారాణి, బాలరాజు, సూర్య కర్ణ, రాఘవేందర్ గౌడ్, కుమార్, మురళి, రాజేష్ గౌడ్, పూర్వ విద్యార్థులు రాజశేఖర్, వీరారెడ్డి, సురేష్, శ్రావణ్, రఘు, బాలరాజు, అశోక్, రాజు, మంజుల, తులసి, గౌరీ, వరలక్ష్మి, అరుణ, సునీత తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
6
హైదరాబాద్
సోమవారం
28 జులై,2025

# కల్వరాల గ్రామంలో పలు కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**వీపనగండ్ల జులై 28 నవభూమి:**వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామంలో నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చక్ర వెంకటేష్, వెంకట రాజయ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, కల్వరాల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అదే విధంగా మంత్రి జూపల్లి సహాయ సహకారాలతో గ్రామంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తున్నామని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన మంత్రి జూపల్లి సహాయ సహకారాలతో పలు అభివృద్ధి పనులు పూర్తిచేసుకుని కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఏ ఆపతి వచ్చిన హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ఆర్థిక సాయం చె క్కుల రూపంగా బాధిత కుటుంబాలకు అందిస్తున్నామని అన్నారు. అలాగే గ్రామానికి చెందిన లబ్ధిదారులు సీఎం సహాయనిది చెక్కులు అందుకున్న వారు. వినోద్ 35,000/ జలగం శాంతమ్మ 22,000/ జలకం రామచంద్రయ్య 21,000/ రూపాయల చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా చెక్కుల అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు మా గ్రామ కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకటస్వామి, మద్దిలేటి, రాముడు, కొత్తకోట భాస్కర్, నరసింహ, రామచంద్రయ్య, కృష్ణయ్య, నాగరాజు, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవినూతన ఆలయానికి శంకుస్థాపన





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జులై 27** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపై గల శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవి నూతన ఆలయ నిర్మాణంలో భాగంగా ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత గుడిలో నుండి అమ్మవారిని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నూతన గుడిలోకి పూజారులు ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రతిష్ఠ చేశారు. అనంతరం నూతన ఆలయం కోసం శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముప్పిడి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ మోట రజిత రాజు, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నల్ల నాగేష్, ప్రధాన కార్యదర్శి దొడ్డమోని దినేష్, సహాయ కార్యదర్శి లు గోరుగంటి బాలయ్య, సంకు నరసింహ, కోశాధికారులు కొమ్మ చంద్రయ్య, వంగూరి సైదులు,గౌరవ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం అంజయ్య, పోతగల దానయ్య, కొమ్ము లక్ష్మణ్, గౌరవ సలహాదారులు గుణిగంటి మల్లేష్ గౌడ్, గౌరవ సభ్యులు బాల్ రెడ్డి, సొల్లు లింగయ్య, పెద్దల యాదయ్య, కొమ్ము ఉశయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం




**పాపన్నపేట-నవభూమి:** పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం మంజీరా గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. 2009-10 పదవ తరగతి బ్యాచ్ పాపన్నపేట ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం తో కలుసుకున్నారు. పాఠశాల జీవితంలో జరిగిన అనుభవాలు, అనుభూతులను గుర్తు చేసుకున్నారు. బోధించిన ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, మోహన్ రాజ్, అంజాగౌడ్, శ్రీధర్ రెడ్డి, పోచయ్య, ఆసిఫ్, మల్లేశం, జ్ఞానబ్, శ్రీనివాస్, సూర్యకళ తదితరులకు ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు.

## శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

### శ్రీకృష్ణ యాదవ్ యువజన సంఘం అధ్యక్షుడిగా కటిక చింతలయ్య



**వనపర్తి, జూలై 27(నవభూమి ప్రతినిధి):**శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శ్రీకృష్ణ యాదవ్ యువజన సంఘం అధ్యక్షుడిగా కటిక చింతలయ్య, ఉపాధ్యక్షులు గా రాసుమల బాలస్వామి, వసంత పురం రామచంద్రయ్య,ప్రధాన కార్యదర్శిగా పెండెం సతీష్, గౌరవాధ్యక్షులుగా నక్క భాస్కర్, కన్వీనర్ గా వసంతపురం రాజు, కోశాధికారిగా వసంత పురం బుచ్చన్న ను కమిటీ సభ్యులు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## పాత బస్టాండ్‌లో బస్సులు ఆపండి.. గ్రామ ప్రజలు

**వీపనగండ్ల, జులై 28 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ బస్సులను ఆపాలని ఆర్టీసీ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. పాత బస్టాండ్ ఆవరణలో బస్సులను ఆపాలని వనపర్తి డిపో మేనేజర్, కొల్లాపూర్ డిపో మేనేజర్ కు వినతిపత్రం ఇచ్చినట్లు గ్రామస్తులు అన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను అర్థం చేసుకొని పాత బస్టాండ్ ఆవరణలో యధావిధిగా బస్సులను ఆపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.



## వనపర్తి నియోజకవర్గ

# కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

◆ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు,ఎంపీ డీకే అరుణమ్మ




**వనపర్తి, జూలై 27(నవభూమి ప్రతినిధి):** ఆదివారం లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్త రెడ్డి సమన్వయంతో వనపర్తి నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. గద్వాల మీదుగా జిల్లా కేంద్రానికి చేరుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావుకు మర్రికుంట ఎకో పార్కు దగ్గర జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ తీస్తూ చత్రపతి శివాజీ చౌరస్తాలో పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు,ఎంపీ డీకే అరుణమ్మ మాజీ ఎంపీ పోతుగంటి రాములు, ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, జిల్లా అధ్యక్షులు నారాయణను భారీ క్రేన్ ద్వారా గజమాలతో స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ పాల్గొనడం జరిగింది.ముఖ్యఅతిథి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు



మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వేలాదిమంది చదువుకున్న యువత నిరుద్యోగులుగా నోటిఫికేషన్ల కొరకు జాబ్ మేళాల కొరకై పట్టాలు చేత పట్టుకుని తిరుగుతున్నారని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఏమైందని కాంగ్రెస్ పార్టీ ఇప్పటిదాకా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్కూల్ కాలేజీలలో గంజాయి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరకడం వల్ల యువత పెడదారి పడుతున్నారని డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి యువకులను మాదక దవ్యాలకు బానిసలుగా చేసి రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలు వేల తెలంగాణగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల జాగీర్ కాదని పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు సమయంలో టిఆర్ఎస్ పార్టీ కున్న ఇద్దరి ఎంపీలు కూడా ఓటింగ్లో పాల్గొనలేదని, కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ లేకునా బిజెపి పార్టీ సంపూర్ణ మద్దతుతోనే బిల్లు పాస్ అయి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించింది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు, పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ, మాజీ ఎంపీ పోతుగంటి రాములు, జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, గత ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, గౌని హేమారెడ్డి, సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, మోర్చాల రాష్ట్ర నాయకులు బి.శ్రీశైలం, జ్యోతి రమణ, చిత్తారి ప్రభాకర్, కదిరే మధు, అలివేలమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, జిల్లా నాయకులు సుమిత్రమ్మ, కుమారస్వామి, వెంకటేశ్వర రెడ్డి, బాశెట్టి, శ్రీను, సీతారాములు, పెద్దిరాజు, బోయల రాము, శివారెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,తిరుమలేష్, బాబురావు, రాఘవేందర్ గౌడ్, అశ్విని, రాధా, ఎండి. ఖలీల్, రవి నాయక్, ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ గౌడ్, వెంకటేష్, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, బుచ్చిబాబు గౌడ్, నాగరాజు, క్రాంతి నాయుడు, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ ఎన్నిక

**నేరేడుచర్ల జులై 27 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక జరగటం జరిగింది అధ్యక్షులుగా మచ్చ రవి ప్రధాన కార్యదర్శిగా శివకోటి నరసింహచారి కోశాధికారిగా నీల సందీప్ ఉపాధ్యక్షులు బెంజిమెన్ వింజమూరు శంకర్ ఎస్కే లతీఫ్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సలహాదారులు వుద్దుజుశ్రీనివాసచారి గౌరవ అధ్యక్షులు చందమల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు మాజీ అధ్యక్షులు వింజమూరి వెంకటేశ్వర్లు మధుబాబు సురేషు సతీషు అవేజు తదితరు ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది



## ఆగస్టు 7న గోవా జాతీయ ఓబీసీ మహాసభకు ఎంపిలు అసదుద్దీన్, రవిచంద్రలకు ఆహ్వానం

**మిర్యాలగూడ నవభూమి జూలై 27:-** దేశంలో మొదటిసారిగా ఓబీసీ రిజర్వేషన్లు అమలైన రోజు ఆగస్టు 7న గోవాలో నిర్వహించే జాతీయ ఓబీసీ పదవ మహాసభకు రావాలని దారుస్సలాంలో ఎఐఎంఐఎం కార్యాలయంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, బిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రని వారి నివాసంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కలిసి ఆహ్వానించినట్లు రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ పేర్కొన్నారు. జాతీయ ఓబీసీ మహాసభకు 29 రాష్ట్రాల నుండి అన్ని పార్టీల నుంచి ఓబీసీ నాయకులు హాజరవుతున్నారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో చిన్న శ్రీశైలం యాదవ్, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్, కనకాల శ్యామ్, కుర్మా నాగరాజు, నరసింహ, జాజుల భాస్కర్ పాల్గొన్నారు





## ప్రభుత్వ పథకాలను

# ప్రజల దగ్గరకు చేర్చాలి: కార్యకర్తలకు పిలుపు

**ఎల్లారెడ్డిపేట జూలై 27 నవభూమి :**ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట వీర్నపల్లి మండలాలలో ప్రభుత్వ పథకాలను ప్రజల దగ్గరకు చేర్చాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య ఆదివారం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో రకాలైన పథకాలను అమలు చేస్తూ ఉంటే కార్యకర్తలు వాటిని ప్రజలకు అందించాల్సిన బాధ్యత మనదేనని అన్నారు మహిళా సంఘాలకు వడ్డీ మాఫీ కింద మహిళా సంఘాలకు డబ్బులను ప్రభుత్వం మహిళా సంఘాల అకౌంట్లకు వేయడం జరిగిందన్నారు అంతేకాకుండా సంఘ సభ్యురాలు మరణిస్తే 2 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులను కూడా అందిస్తున్నారని అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాలకు ఒక్కొక్క బస్సు చొప్పున అందించడానికి ప్రణాళికకు ఆమోదం జరిగిందన్నారు త్వరలోనే ఈ బస్సులను మండలానికి ఒక్కటి చొప్పున మహిళా సంఘాలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు రైతులకు రుణమాఫీ తో పాటు రైతు భరోసాని కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు ఎక్కడ ఎరువుల కొరత లేకుండా మహిళా సంఘాల ద్వారా యూరియా సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. రాబోయే కాలంలో సూపర్ మార్కెట్లు పెట్రోల్ బంకులు. రైస్ మిల్లులను మహిళా సంఘాలకు అప్పగించి వారిని కోటీశ్వరులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు విద్యా విధానంలో సమూలమైన మార్పులు చేస్తూ గురుకులాలను పెంచి విద్యార్థులను బాగా చదివించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు ఉపాధ్యాయులకు కూడా ఒకటో తేదీన జీతాలు ఇస్తూ ప్రమోషన్లలో జాప్యం లేకుండా వెంటవెంటనే ప్రమోషన్లను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు విదేశీ విద్యా పథకం. కింద విదేశాల్లో చదువుకోవడానికి ఒక్కొక్క విద్యార్థికి 20 లక్షల రూపాయల సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు పథకాలలో ఇప్పటికే ఐదు పథకాలను అమలు లోకి తెచ్చి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు సన్న బియ్యం పంపిణీ రేషన్ కార్డులు అందించడం ఒక బృహత్తర కార్యక్రమాన్ని అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ పథకాలను పేద ప్రజల దరికి చేర్చడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని పిలుపునిచ్చారు



## రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ ఇచ్చిన జీవో ను రద్దు చేయాలి

**రామకృష్ణాపూర్-నవభూమి** రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ ఇచ్చిన జీవో 282 ను వెంటనే రద్దు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణ రజక వృత్తిదారుల సంఘం కార్యాలయంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం బెల్లంపల్లి రిజియన్ కమిటీ సమావేశాన్ని వెల్పుల కుమారి అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కేఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు సంకే రవి, సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, ఎస్సీఈయు కేంద్ర కార్యదర్శి అల్లి రాజేందర్ పాల్గొని మాట్లాడారు.సింగరేణిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు పెంచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తున్నాయ మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారని అన్నారు. వేతనాలు పెంచకపోగా పనిగంటలు పెంచుతు 10 నుంచి 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని జీవో నెం 282 ను రాష్ట్ర కాంగ్రెస్




రేవంత్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేయడం కార్మికులను వంచించడమేనని అన్నారు. పాలకులు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వదిలి కనీస వేతనాలు పెంచి, పని గంటల పెంపు జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు చేసే కార్మిక వ్యతిరేక విధానాలపై కాంట్రాక్టు కార్మికులందరు మరో మహత్తర పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ కేఎస్ శ్రీరాంపూర్ బ్రాంచి అధ్యక్షులు గట్టు మహేందర్, కార్యదర్శులు, గందం రవి, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి రాజశేఖర్, బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి, నాయకులు పెద్దలచ్చన్న, కుమార్, కేశవ్, శారధ, సంతోషిని, కళావతి, రాజేందర్, శ్రీధర్, రాజయ్య, వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి, జూలై 27(నవభూమి ప్రతినిధి):** నిరుద్యోగ యువత ప్రభుత్వ పరమైన ఉద్యోగ కల్పన పై దృష్టి సారి స్తూనే స్వయం ఉపాధి రంగంలో రాణించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం వనపర్తి పట్టణం కొత్త బస్టాండ్ వెనకాల బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమార్ ఏర్పాటు చేసుకున్న మేకప్ స్టూడియో, స్టోర్ రూంను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెప్పిన అందజేసిన జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ



**వీపనగండ్ల, జులై 28 నవభూమి** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన మండ్ల సరోజ కు సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి నుంచి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ 60,000/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బందేల శ్రీకాంత్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచమోని తిరుపతయ్య, భాస్కర్, ఆంజనేయులు, శివుడు,రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం




**రామకృష్ణాపూర్-నవభూమి:**సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం పట్టణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం కాంగ్రెస్ మహిళా నాయకురాలు పార్వతి విజయ,మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని మహిళా సమైక్య తరుపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామ్ టెక్ విజయ, బెదిరి లక్ష్మి, పద్మ, కల్పన, విజయలక్ష్మి, సీతా, రాజేశ్వరి, శారద, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌కు ఘనసన్మానం

### బొకే అందజేసి శాలువాతో సన్మానం చేసిన ఆదర్శ నగర్ సెటిల్ టీం సభ్యులు

**కాటారం,జూలై 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నూతనంగా నియమితులైన కాటారం మాజీ ఎంపీపీ పంతకాని తిరుమల సమ్మయ్య లను ఆదివారం రోజున వారి స్వగృహంలో ఆదర్శ నగర్ కాలనీ షటిల్ టీం సభ్యులు పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.అనంతరం స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్బంగా షటిల్ క్రీడాకారుడు కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా మార్కెట్ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య లకు శుభాకాంక్షలు తెలుపుతూ వీరు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో క్రీడాకారులు కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్,ఆత్మకూరి కుమార్ యాదవ్, గడ్డం కొమురయ్య యాదవ్,వాసు,మారుపాక రాజేంద్రప్రసాద్,దుంపల నవీన్,నందు,ఊదరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్
సోమవారం
28 । జులై,2025

# బిఆర్ఎస్ సింగిల్ విండో డైరెక్టర్ మంత్రి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో 20 మంది చేరిక

**వీపనగండ్ల జులై 28 నవభూమి** వీపనగండ్ల మండల పరిధిలోని వల్లభాపురం తాండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ భాస్కర్ తో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి జూపల్లి కృష్ణారావు మహిళా సంఘాలకు, గ్రామంలోని సిసి రోడ్లకు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, గ్రామాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. సామాన్య కార్యకర్తగా మంత్రి జూపల్లి కృష్ణారావుకు నియోజకవర్గ అభివృద్ధిలో మేము భాగమవుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, సభావ శివ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బాల్య నాయక్, శంకర్ నాయక్, శివుడు నాయక్, భాష నాయక్, సూర్య నాయక్, దుద్యా నాయక్ తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వైస్ మాజీ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి, బిచ్చన్న సాగర్, తాండవాసులు పాల్గొన్నారు.



## పవర్ జిమ్ 2వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే




**సిరిసిల్ల జులై 27 నవభూమి బ్యూరో** రాజన్న సిరిసిల్ల జిల్లా లో పవర్ జిమ్ 2వ వార్షికోత్సవానికి ముఖ్య అతిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..జిమ్ అంటే ఫిట్నెస్ 3స్నేహితులు 1జిమ్ లో ఫిట్నెస్ తో మంచి స్నేహితులు పరిచయం అవుతారు 2ఫుడ్ వలన మంచి ఆరోగ్యం 3బాడిఫిట్ గా ఉండటం తో ఆరోగ్యం గా ఉంటారు కాబట్టి యువకులు జిమ్ కి వెళ్లడం వలన దుమపానం డ్రగ్స్ కు అలాగే ఈ మధ్య గంజాయి కి యువకులు బానిసలుగా మారుతున్నారు కాబట్టి చెడు వ్యాసనాలకు దూరంగా ఉండటానికి జిమ్ ఎంతో ఉపయోగం అన్నారు డాక్టర్ శోభారాణి మాట్లాడుతూ మహిళలు జిమ్ చేయాలన్నారు వయసుతో సంబంధం లేకుండా ఆరోగ్యం గా అక్టివ్ గా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ముస్లిం మాజీ మస్జీద్ కమిటీ అధ్యక్షులు ముస్తఫా, కోలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి




**బాలానగర్ నవభూమి ప్రతినిధి :**ఉమ్మడి బాలానగర్ మండల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఉడిత్యాల మల్లేష్ రక్షిత దంపతుల కుమారుడు విహన్స్ మొదటి పుట్టినరోజు కార్యక్రమం షాద్ నగర్ పట్టణంలోని హాజిపల్లి రోడ్డులో గల భాస్కర గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే మండలంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు మండలానికి చెందిన జర్నలిస్ట్ లు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

## వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన అన్నదాతలు





**కాటారం,జూలై 27 నవభూమి ప్రతినిధి:**నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల మండలం లోని రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.రెండు నెలలుగా వర్షాలు లేక నిరాశతో ఉన్న అన్నదాతలు,ఈ నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో చెరువుల్లో నీరు రావడంతో వ్యవసాయ పనులు ప్రారంభించారు. బోర్ల కింద ఇప్పటికే వరి నాట్లు అయిపోగా, చెరువుల కింద ఇప్పుడిప్పుడే వరి నాటడం పనులు ప్రారంభించారు.నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పత్తి పంటకు,వరి పంటకు లాభం చేకూరుస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.బారీ వర్షాలకు చెరువులలో,పంట పొలాలలో నీరు రావడంతో దుక్కి దున్ని,జంబు కొట్టి వరి నాట్లు పెట్టడం ప్రారంభించారు.బారీ వర్షాలకు పత్తి పంట,వరి పంటల పై ఎరువులు, పురుగు మందులు స్రే చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్నారు.వర్షాలు తగ్గుముఖం అయిన తర్వాత ఎరువులు గాని,పురుగు మందులు గాని పిచికారి చేయాలని రైతులకు అధికారులు తెలియ జేస్తున్నారు.

## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి నవభూమి జూలై 27** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం, పెద్ద మదూర్ గ్రామంలో కన్న పరుషరాములు, కర్రె యాకన్న, వర్రె సోమయ్య, ఇక్కుర్తి కలమ్మ ఇటీవల మరణించగా,బీఆర్ఎస్ నేత మృతుల చిత్రపటానికి పూలు చల్లి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజులను బీసీ డీ నుండి ఏలోకి మార్చాలి

- తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దోరేపల్లి లక్ష్మీ రవీందర్ విజ్ఞప్తి



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులు రాజకీయ రంగంలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ అభిప్రాయపడ్డారు. శనివారం ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నూతన మహిళ అధ్యక్షురాలుగా దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల మాజి మునిసిపల్ చైర్మెన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ ని సంఘ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముదిరాజ్ నాయకులు, రాష్ట్ర ముదిరాజ్ మహిళ నాయకురాళ్ల సమక్షంలో ఈ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ దోరేపల్లి లక్ష్మీ ముదిరాజ్ ని రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా అంగీకరిస్తూ నియామకం పత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ముదిరాజ్ సంఘ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షుల సూచనల మేరకు పని చేస్తూ ముదిరాజ్లను అన్నీ విధాలుగా చైతన్య పరుస్తూ రాజకీయంగా ఎదగడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ముదిరాజ్లను బి.సి.'డి' గ్రూపు నుండి బి.సి. 'ఎ' కు మార్చి ముదిరాజుల ఎదుగుదలకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆమె కోరారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పడాల రజనీకాంత్ ముదిరాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతన అధ్యక్షురాలుకు శుభకాంక్షలు తెలియజేశారు. ముదిరాజ్ కులస్తులను అన్నీ విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అణచివేతకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర సంయుర్త కార్యదర్శి సంజనోళ్ల నర్సిములు ముదిరాజ్, తెలంగాణ మత్స్యకారుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు గోనేల శ్రీనివాస్, తెలంగాణ ముదిరాజ్ సంఘం వికారాబాద్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వరూప ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి ముదిరాజ్, సునీల్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, రవి ముదిరాజ్, జడ్చర్లకు చెందిన శ్రీశైలం ముదిరాజ్, భరత్ ముదిరాజ్ తదితరులు పాల్గోన్నారు.

### తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా

# దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ఏకగ్రీవం



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** ముదిరాజ్ సంఘం సోదరులందరూ ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులు రాజకీయ రంగంలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ అభిప్రాయపడ్డారు. శనివారం ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నూతన మహిళ అధ్యక్షురాలుగా దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా, జడ్చర్ల మాజి మునిసిపల్ చైర్మెన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ ని సంఘ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముదిరాజ్ నాయకులు, రాష్ట్ర ముదిరాజ్ మహిళ నాయకురాళ్ల సమక్షంలో ఈ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ ముదిరాజ్ దోరేపల్లి లక్ష్మీ ముదిరాజ్ ని రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా అంగీకరిస్తూ నియామకం పత్రాన్ని అందజేశారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ముదిరాజ్ సంఘ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షుల సూచనల మేరకు పని చేస్తూ ముదిరాజ్లను అన్నీ విధాలుగా చైతన్య పరుస్తూ రాజకీయంగా ఎదగడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ముదిరాజ్లను బి.సి.'డి' గ్రూపు నుండి బి.సి. 'ఎ' కు మార్చి ముదిరాజుల ఎదుగుదలకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆమె కోరారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పడాల రజనీకాంత్ ముదిరాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా దోరేపల్లి లక్ష్మీ రవీందర్ ముదిరాజ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నూతన అధ్యక్షురాలుకు శుభకాంక్షలు తెలియజేశారు. ముదిరాజ్ కులస్తులను అన్నీ విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అణచివేతకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర సంయుర్త కార్యదర్శి సంజనోళ్ల నర్సిములు ముదిరాజ్, తెలంగాణ మత్స్యకారుల సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు గోనేల శ్రీనివాస్, తెలంగాణ ముదిరాజ్ సంఘం వికారాబాద్ జిల్లా మహిళ అధ్యక్షురాలు స్వరూప ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు యాదగిరి ముదిరాజ్, సునీల్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, రవి ముదిరాజ్, జడ్చర్లకు చెందిన శ్రీశైలం ముదిరాజ్, భరత్ ముదిరాజ్ తదితరులు పాల్గోన్నారు.

### ఆదివాసీలపై మారణ హెూమాన్ని నిలిపివేసి

# కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

- గత 15 నెలల కాలంలో 600 మంది అమాయక ప్రజలను బూటకపు ఎన్ కౌంటర్‌ల పేరుతో కాల్చి చంపారు
- బేటి బచావో బేటి పడావో అని నినాదం చేస్తూ అడవిలో ఆడ బిడ్డలను చంపుతున్నారు
- పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు
- వేదిక కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్







**కాటారం,జూలై 27 నవభూమి ప్రతినిధి:**ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో మధ్య భారతంలో ఆపరేషన్ కగార్ తో సాగుతున్న ఆదివాసుల హసనానికి వ్యతిరేకంగా ఆదివారం రోజున కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సభ ముడి మడుగుల మల్లన్న అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు మాట్లాడుతూ 1996 పేసా చట్టం,2006 అడవి హక్కుల చట్టాన్ని అమలు పరుచకుండా నర మేధాన్ని కొనసాగిస్తూ ఆదివాసీల ఉద్యమాలకు నిశ్శబ్దం చేసి వనరులను కార్పొరేట్ లకు అందించడానికి చేస్తున్న మోడీ,అమిత్ షా చేస్తూన్న ఆర్థిక విధానాలను ఖండిస్తున్నాం అని పేర్కొన్నారు.గత పదిహేను నెలల కాలంలో 600 మంది అమాయక ప్రజలను బూటకపు ఎన్ కౌంటర్ పేరిట చంపారని ఆరోపించారు.వేదిక కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఆదివాసీ అడవి ప్రాంతంలో సైన్యాన్ని దింపడం కోసం, వనరులను రవాణా చేయడం కోసం రోడ్డు ను నిర్మించి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు.ఇది ఆదివాసీలా అభివృద్ధి కి ఎలాంటి ఉపయోగం లేదని కనీసం వారికీ సైకిల్ లు కూడా లేవని అన్నారు.అంతే కాకా భేటీ బచావో భేటీ పడావో అని నినాదం ఇస్తూ అడవిలో ఆడ బిడ్డలను చంపు తున్నారని అన్నారు.మావోయిస్టు పార్టీ తో తప్పనిసరిగా చర్చలు జరిపి ఉద్యమకారుల,ఆదివాసుల జీవించే హక్కులను కాపాడాలని,అంతేకాకుండా మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్దమని ప్రకటించి నందున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శాంతి చర్చలు జరిపి ఆదివాసుల జీవించే హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని,ఆదివాసీల మారణ హెూమాన్ని నిలిపివేయాలని,కాల్పుల విరమణ పాటించి, చర్చలు జరపాలని,ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం కూడా కాల్పుల విరమణ ప్రకటించి, పర్యావరణాన్ని,అటవీ సంపదను కాపాడాలని ఈ సమావేశంలో తీర్మానం చేసి,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ నాగ భూషణం,పీడియం రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి,సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్,వేదిక కో కన్వీనర్ మార్వాడీ సుదర్శన్,వరంగల్ సీఎల్సీ కార్యదర్శి సారంగపాణి,బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్,ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు ఐతే బాపు, బాలసాని రాజయ్య,గుమ్మడి కొమురయ్య,రామిల్ల బాపు టి.రత్నకుమార్,తాళ్లపల్లి లక్ష్మణ్,తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకరి మల్లేష్,గడ్డం లక్ష్మణ్,ఎరుకల రాజన్న,పొన్నం రాజ మల్లయ్య, నారా వినోద్,దుర్గం నగేష్,రైతు కూలి,స్వామి సంఘం నాయకులు ఎల్. భీమన్నా,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతక్క, మంచిర్యాల జిల్లా కార్యదర్శి జైపాల్ సింగ్. యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు తదితరులు పాల్గొన్నారు.


## బీఆర్ఎస్ కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి జూలై 27** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన,భారత రాష్ట్ర సమితి కుటుంబ సభ్యులు శీలా సోమయ్య, పాము సునీత, ముస్కు మల్లారెడ్డి, పెండ్లి సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజి జెడ్పిటిసి పుస్కురి శ్రీనివాసరావు,ఐలమ్మ మార్కెట్ ఎక్స్ చైర్మెన్ ముస్కు రాంబాబు,భారత రాష్ట్ర సమితి మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా తారాల చంద్రబాబు



**పాలకుర్తి నవభూమి జులై 27** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం టిఎమ్ కేఎమ్ కేఎస్ జనగామ జిల్లా మూడవ మహాసభల్లో జిల్లా కమిటీని 25 మంది సభ్యులతో మహాసభ ఎన్నుకోబడిందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ తెలిపారు.జిల్లా కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులుగా పంపర మల్లేశం,జిల్లా అధ్యక్షులుగా తారాల చంద్రబాబు,జిల్లాప్రధాన కార్యదర్శిగా మునిగెల రమేష్,జిల్లా ఉపాధ్యక్షులుగా వడపల్లి రాజు,చొప్పరి బిక్షపతి,కూరాకుల శ్రీనివాస్,కాటా కృష్ణ,సహాయ కార్యదర్శులుగానాయిని రామస్వామి,పిట్టల స్వరూప,దండు కుమార్,కండ్లకొల్ల కిషన్,దుస్సరి నాగరాజు.జిల్లా కోశాధికారిగా లింగనబోయిన రాజు,జిల్లా కమిటీ సభ్యులుగా గోనెల వెంకన్న,చింతల శ్రీనివాస్ ఉదరి కవిత,అన్నెపు రమేష్,నీరటి సోమయ్య,బండి సంజీవులు,బోళ్ల రాఘవులు, ఆరుగురు కో ఆప్షన్ సభ్యులతో ఏకగ్రీవంగా మహాసభ కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు.మహాసభ పలు తీర్మానాలకు ఆమోదం తెలిపింది.ఉచిత చేప పిల్లలకు బదులు సొసైటీలకు నగదు బదులు చేయాలని,ప్రతి జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో అధునాతన చేపల మార్కెట్లను నిర్మించాలని,ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు 10 లక్షల సహజ మరణానికి 5 లక్షలు ఎక్స్రేషియా ప్రకటించాలని,మహిళా సొసైటీలకు 10 లక్షల రుణ సౌకర్యం కల్పించాలని,50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,ఎన్సీడీసీ ద్వారా మత్స్యకారులకు టు వీలర్ ఫోర్ వీలర్ వెహికల్స్ ఇవ్వాలని రిజర్వాయర్, చెరువు, కుంటలలో నాసు, ముండ్ల కంపను తొలగించాలని,జిల్లాలో ఉన్న రిజర్వాయర్ లో చేపల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మహాసభ పలు తీర్మానాలను ఆమోదించిందని పై తీర్మానాల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు రవి పటేల్



**జయశంకర్ భూపాలపల్లి/ మహాముత్తారం జులై 27 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పలు కుటుంబాలను పరామర్శించారు. చిట్యాలలో ఆకుల హరీష్ సతీమణి కాలు విరగగా వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మరియు కోడెల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా 11వ రోజు కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనుమాల శ్రీనివాస్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## జిమ్ సెంటర్‌ను ప్రారంభించిన డీసీపి

### జనగామ డీసీపి రాజమహేంద్ర నాయక్

**పాలకుర్తి నవభూమి జూలై 27** జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలో చెరిపెల్లి అశోక్ కుమార్ మహర్షి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చామ్ జిమ్ ఫిట్నెస్ సెంటర్ ను,జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ..మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి జిమ్ సెంటర్లు ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ దూలం పవన్ కుమార్, జిమ్ నిర్వాహకులు తదితరులున్నారు.





## భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

**వనపర్తి, జూలై 27(నవభూమి ప్రతినిధి):** ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. మిస్సైల్ మాన్ భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను మననం చేసుకున్నారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో )లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ గా పనిచేసిన ఆయన భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచారని గుర్తు చేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్-%××% అణు పరీక్షలలో సాంకేతికత పరంగా కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. 2015 జూలై 27 న, షిల్లాంగ్‌లోని ఇండియన్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (%××%ఎం) లో ఉపన్యసిస్తున్న సమయంలో కలాం గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన గుర్తుకు చేసుకున్నారు. ఆయన మన మధ్యలో లేకున్నా ఆయన సేవలను కొనసాగిస్తామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక వనపర్తి పట్టణ చీర్ల విజయ్ చందర్, మాజీ కౌన్సిలర్స్ బి.వెంకటేశ్వర్లు, సత్యం సాగర్, శరవంద, విభూతి నారాయణ, మాజీ ఎంపీపీ కిచ్చా రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఘనపూర్ మండల్ ఇన్చార్జ్ సాయి చరణ్ రెడ్డి,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లైసెన్స్డ్ ల్యాండ్ సర్వేయర్అర్హత పరీక్షను పరిశీలించిన జేసీ

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్





**జనగామ నవభూమి ప్రతినిధిజులై(27)** లైసెన్స్ ల్యాండ్ సర్వేయర్ల అర్హత పరీక్షను జిల్లా అదనపుకలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్ పరిలించారు. స్థానిక ఏబివి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జీపీఓ ,లైసెన్స్ ల్యాండ్ సర్వేయర్ల అర్హత పరీక్ష సజావుగా సాగిందని అదనపు కలెక్టర్ తెలిపారు .ఆదివారం పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును, హాజరు శాతాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు మొత్తం అభ్యర్థులు 173 మంది కాగా,అందులో లైసెన్స్ సర్వేయర్ పరీక్షకు ఉదయం 170, మధ్యాహ్నం పరీక్షకు 167మంది అభ్యర్థులు హాజరయ్యారన్నారు. ఈకార్యక్రమంలోస్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఏడీ సర్వే లాండ్ అధికారి మన్యం కొండ,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం



**కాటారం,జూలై 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కి నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ పంతకాని తిరుమల,వైస్ చైర్మన్,డైరెక్టర్ల బృందం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును శనివారం రోజున మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి చేతుల మీదుగా శనివారం రోజున హైదరాబాద్ లోని క్యాంప్ ఆఫీస్ లో నియామక ఉత్తర్వులు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగేలా చూడాలని నూతన కమిటీని ఆదేశించారు. తమ పట్ల నమ్మకంతో పదవులు కేటాయించిన మంత్రి శ్రీధర్ బాబుకు నూతన పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు,ఏఎంసీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, డైరెక్టర్లు మంత్రి శ్రీధర్ బాబుకు పూల బొకే అంద జేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కి నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ పంథకాని తిరుమల సమ్మయ్య,వైస్ చైర్మన్,డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఐక్యంగా పోరాడాలి



**కల్వకుర్తి,జులై 27,నవభూమిన్యూస్,**కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో బీసీ కమ్యూనిటీ కార్యాలయంలో బీసీ సంఘం నాయకులు సమావేశాన్ని కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం పైగా ఉన్న బిసిలు ఉన్నామని గుర్తు చేశారు,కేవలం ఆర్థిక అంశాలకు సంబంధించిన ప్రశ్న కాదు, సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో బిసిల అస్తిత్వాన్ని తెలుపుతుందన్నారు. ఆత్మ గౌరవానికి అన్ని రంగాలలో ప్రాతినిధ్యం కోసం డిమాండ్ చేసే ప్రశ్నించే గొంతుక బీసీ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు,గౌరవం అనేది సంపదలతో వచ్చేది కాదు కాదన్నారు. సామాజిక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వివక్షతో, వెలివేతలతో కూడుకొని ఉందని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

**నేరేడుచర్ల జులై 27 ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ లో ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నేరేడుచర్ల ఎస్సై రవీందర్ హెచ్చరించారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని జాన్ పహాడ్ రోడ్డులో ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించేలా అడ్డుగా ఉన్న తోపుడుబండ్లను తొలగించిన సందర్భంగా మాట్లాడారు. రహదారికి ఇరువైపులా రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా ఆటోలు వాహనాలు నిలిపివేస్తే పెనాల్టీ లతో పాటు కేసులు నమోదు చేస్తామని , దుకాణదారులు సైతం సహకరించాలని కోరారు.



# కలిసి కదులుదాం..బలంగా పోరాడుదాం

◆ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య ◆ సంఘంలో చేరిన 77 మంది షాద్ నగర్ జర్నలిస్టులు ◆ సమస్యలపై పోరాడుతామని అగ్రనేతల హామీ

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి** :జర్నలిస్టులమంతా కలిసి కదులుదాం.. సమస్యలపై బలమైన పోరాటాలు చేద్దాం.. జర్నలిస్టుల సమస్యలు తీర్చేందుకు కృషి చేద్దాం.. దీనికోసం ఎవరినైనా ఎదిరిద్దాం.. అని టిడబ్ల్యూజెఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని నాగులపల్లి గ్రామ శివారులో గల స్వదేశీ కంట్రీ సైడ్ రిసార్ట్స్ లో సంఘం సమావేశం ఆదివారం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమంలో 77 మంది నియోజకవర్గానికి చెందిన వివిధ మీడియాలకు సంబంధించిన జర్నలిస్టులు ఆయన సమక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ సంఘంలో చేరారు. సీనియర్ జర్నలిస్ట్ లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఆంధ్రజ్యోతి పిసి ఇంచార్జ్ టంగుటూరి సంజయ్ కుమార్, ఈనాడు ప్రతినిధి రంగనాథ్, వార్త ప్రతినిధి జర్నలిస్ట్ కేపి, సియాసత్ ఉర్దూ ప్రతినిధి మన్సూర్, ఆంధ్రప్రభ ప్రతినిధి సారాపు రమేష్, టీ న్యూస్ చంద్రశేఖర్, రాజ్ న్యూస్ రాకేష్, జీ తెలుగు ఖాజాపాషా, ఆర్ టివి సాయినాథ్ రెడ్డి, బిఆర్కె న్యూస్ ప్రతినిధి మచ్చేందర్, ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక జర్నలిస్టులు రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్యతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, జగన్, జిల్లా కార్యదర్శి సైదులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు,దేవేందర్, రఘుపతి రెడ్డి తదితరులకు బొకేలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులను రాష్ట్ర నాయకులు సత్కరించారు. పలువురు జర్నలిస్టులకు సభ్యత్వ పత్రాలు ఇచ్చి సంఘంలో చేర్చుకున్నారు. పోరాటం మొదలైంది..రాష్ట్ర అధ్యక్షుడు సోమన్న గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎన్నో ఆశలు చూపి జర్నలిస్టులను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మార్గంలో పయనిస్తుందని అన్నారు. ఈ క్రమంలో జర్నలిస్టుల పోరాటం మళ్ళీ మొదలు పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్ట కేపీతో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. గతంలో ఉమ్మడి




పాలమూరు జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా సంఘాన్ని కేపీ విస్తృతం చేసేందుకు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన వెళ్లిన తరువాత సంఘం కొంత బలహీన పడిందని, ఇప్పుడు మళ్లీ పుంజుకుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలు ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి అంటగాగుతూ జర్నలిస్టుల సమస్యలను పక్కకు తోస్తున్నాయని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలు చాలా ఉన్నాయని జర్నలిస్టులు పెరుగుతున్నట్లే వారి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కానీ యూనియన్లు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సమస్య పైన రాష్ట్ర కమిటీ పిలుపుతో పోరాటాలు చేసి ముందడుగు వేయాలని అన్నారు. ప్రత్యక్ష పోరాటానికి తాము సిద్ధమవుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రతి చోట మహాసభలు ఏర్పాటు చేస్తున్నామని, మహాసభల తర్వాత పోరాటాలు విస్తృతం చేయాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.కేపీ భావజాలానికి ఈ సంఘమే కరెక్ట్..రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ కవిగా, రచయితగా, కళాకారుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన జర్నలిస్టు కేపీ భావజాలానికి టీయూడబ్ల్యూజె సరైన సంఘమని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్ అన్నారు. కేపీతో తాను కలిసి పనిచేశానని ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ముందుకు సాగామని ఆయన వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 నియోజకవర్గాలలో సంఘాన్ని విస్తృతం చేశామని స్పష్టం చేశారు. అక్రిడియేషన్, హెల్త్ కార్డులు, విద్య, ఇళ్ల స్థలాలు, ఇండ్ల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ జర్నలిస్టులు సంఘాలకు పునాదిరాళ్లని, వాళ్లు గట్టిగా ఉంటేనే పోరాటం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ ఇచ్చేలా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలు పరిష్కరించడం మాత్రమే కాదు.. తమ సమస్యలను తాము పరిష్కరించుకోవాలని జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు దేవేందర్, వార్త బ్యూరో రఘుపతి, గణేష్, శ్రీనివాస్ చారి, చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైంది సీనియర్ జర్నలిస్టు ఎల్. మోహన్ రెడ్డి జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్ రెడ్డి అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ సభలో సభ్యత్వం తీసుకున్ననంతరం ఆయన మాట్లాడారు. ఏ పార్టీలకు రాజకీయాలకు సంబంధం లేకుండా యూనియన్లు ఉన్ననాడే జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని అన్నారు. పవిత్రమైన ఈ వృత్తిలో కొనసాగే వారు ఈ వృత్తికి మచ్చ తేకుండా మంచి పేరు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. స్వతహాగా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఇది కేవలం ఎంతో ఆసక్తితో చేసే ఉద్యోగం అని దీనివల్ల ఆర్థికంగా ఆశించడం తగదని పేర్కొన్నారు. ఇతర పనులు చేసుకుంటూనే ఈ వృత్తిలో కొనసాగాలని దీనిపైనే ఆధారపడితే కుదరదని తెలిపారు. ఈ వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న వారందరూ ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని వృత్తి పరంగా ఎదురయ్యే ఆటంకాలను అధిగమించాలని ఆయన సూచించారు. జాగ్రత్తగా మసులుకోవలసిన అవసరం ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ ఫెడరేషన్ సంఘంలో ఉమ్మడి జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా ఆ తర్వాత రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేసిన అనుభవం ఉందని తిరిగి సొంత యూనియన్ కు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో.. భవాని వేణు గోపాల్, టంగుటూరి సంజయ్ కుమార్, సరపు రమేష్ కుమార్, స్థానిక అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, నరేష్, మన్సూర్ అలీ ఖాన్, లక్కాకుల రమేష్, రాజేష్, బొబ్బిలి ప్రవీణ్, సురేష్, బాలు, రుక్కయ్య, యాదయ్య, మధు, రవి, మసలీయుద్దీన్, ప్రభాకర్, ఆనంద్, వహీద్, మల్లేష్, దిశ ఆర్కే, విష్ణు, అశోక్, చక్రవర్తి, రమణ గౌడ్, లక్ష్మణ్, ఆంజనేయులు, రాజశేఖర్, నరేందర్, వెంకటేష్, లక్ష్మణ్, బండి గోపాల్, రవి కుమార్, వెంకటయ్య, హర్షద్, మూయిస్, కృష్ణ, సాయి, భైరవుని మహేష్, బూర్గుల రమేష్, రాజమౌళి రవీందర్ దర్శనం శంకర్, ఎస్పీ బాలు, చందర్ రాజ్, దర్శనం శంకర్, శ్రీహరి రాజు, జగన్, సందీప్, అశోక్, మల్చలం రాము, ఇక్బాల్, ఆలుగొండ సీనయ్య, ప్రవీణ్, శ్రీకాంత్, ఆంజనేయులు, మాజీద్, చంద్రశేఖర్, అరుణ్ కుమార్, ధర్మపాల్ సింగ్, రాజేందర్, ఖాజా షబ్బీర్, బాలేశ్వర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతిపక్ష నాయకుని మెప్పు కోసమే

# బిఆర్ఎస్ నాయకుల ఆరాటం

◆ మంత్రి శ్రీధర్ బాబు,శ్రీను బాబులపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

◆ కాటారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీటూరి మహేష్ గౌడ్





**కాటారం,జూలై 27 నవభూమి ప్రతినిధి:**ప్రతిపక్ష నాయకుని దగ్గర తమ ఉనికిని కాపాడుకునేందుకే కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరాట పడుతున్నారని ఆదివారం రోజున కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం రోజున ఒక కార్యక్రమాన్ని తీసుకొని,పేద కుటుంబానికి సహాయం చేయడం అంతవరకు బాగానే ఉంది,కాని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పుట్ట మధు ఏ కార్యక్రమం చేపట్టిన మా నాయకులు మంత్రి శ్రీధర్ బాబు,శ్రీను బాబు లను విమర్శించడానికి ఒక వేదికగా ఉప యోగించు కుంటున్నారని అన్నారు. ఆ వేదిక కోసం మీ నాయకుడు ఎంతగా దిగజారుతున్నాడో మంథని నియోజక వర్గ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. ప్రతిరోజు మా నాయకుల పేరు తీయనిదే మీ నాయకునికి పూట గడవదని, అలాంటి నాయకుని దగ్గర మీరు మీ ఉనికి కాపాడు కునేందుకు మా నాయకుడి మీద చిల్లర మాటలు మాట్లాడడం సరికాదని,మీ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఆనాడు మీ పార్టీ మేనిఫెస్టో లో ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాల భూమి,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చి గద్దెను ఎక్కారు,కాని గెలిచిన అనంతరం వాటి ఊసే లేకుండా కమిషన్లు వచ్చే ప్రాజెక్టుల మీద దృష్టి సాధించారు అని అన్నారు. ఆనాడు మీరు ఇస్తానన్న భూమి,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఆ దళిత కుటుంబానికి ఇస్తే ఈరోజు వారు ఎవరి సహాయానికి చేజారే వారు కాదు కదా, ప్రభుత్వంలో ఉండి ఏం చేయక ఇప్పుడు మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి తను రాజకీయ సన్యాసం తీసుకోక తప్పదని మతి భ్రమించి ఏ వేదిక దొరికినా అక్కడ మా నాయకుడి మీద సంస్కార హీనంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడు అని పేర్కొన్నారు. మా నాయకుడు చేసినవన్నీ చెప్పుకుంటూ పోతే ఒక రోజు చాలదని మేము ఒక చేతితో సహాయం చేస్తే రెండో చేతికి తెలియకుండా చేస్తాం అని అన్నారు. మీ నాయకుడు పదిమందితో కలిసి ఒకరికి సాయం చేసి వంద మందికి చేసినట్టు ప్రచారం చేసుకునే చరిత్ర మీదని,మరోసారి మీ నాయకుడే గాని,మీరే గాని మంత్రి శ్రీధర్ బాబు మీద గాని,శ్రీను బాబు మీద గాని,మా కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద గాని ఇష్టానుసారంగా మాట్లాడితే ఇక మీదట ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

◆ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

◆ కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్

**పాలకుర్తి నవభూమి జూలై 27** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు పాలకుర్తి ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆదేశానుసారం...జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..లక్ష్మక్క పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిలుగా కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్, మండల ఇంచార్జి కో ఆర్డినేటర్ గంజి ప్రసాద్ రెడ్డి, మంగు పెల్లి రామచంద్రయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్, ఎంపిటీసీ కోఆర్డినేటర్ దేశ గాని నాగరాజు,గ్రామ కోఆర్డినేటర్ వాంకుడోత్ రవీందర్ అధ్యక్షతన,ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్, మండల ఇంచార్జి కో ఆర్డినేటర్ గంజి ప్రసాద్ రెడ్డి లు మాట్లాడుతూ.....త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని,గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా అయితే పని చేశామో అదేవిధంగా, అన్ని గ్రామ పంచాయతీలను, ఎంపీటీసీలను, గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉన్నదని అన్నారు,ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి, పథకాలు, ఉచిత బస్, రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ బండ, యువవికాసం, కొత్త రేషన్ కార్డుల మంజూరు,తదితర మహోత్తర పథకాలను, ప్రజలకు వివరించాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరమని 1.74 ఇండ్ల నిర్మాణ పనులు చేస్తున్నారని,57 వేల బెస్ మెంట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి ,38612 కోట్లు ప్రభుత్వ విడుదల చేసిందని,లబ్ధిదారులు స్వద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి,పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ మండల యూత్ అధ్యక్షులు దూది మేట్ల యాకేష్ యాదవ్,ఏఎంసీ డైరెక్టర్లు,వనం మోహన్ క్రాంతి, ఈదయ్య వీర్య నాయక్, శ్రీ నునాయక్ కిష్ట నాయక్, రవీందర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**పాలకుర్తి నవభూమి జూలై 27** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణ మూర్తి ఆద్వర్యంలో..కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసిన నూతన రేషన్ కార్డులను లబ్ధిరులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కశిరబోయిన కృష్ణ మూర్తి మాట్లాడుతూ...గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలు ఒక్క రేషన్ కార్డుకు కూడా నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లోనే శ్రీనివాస్,రేషన్ డీలర్ ఏలూరి యాకన్న,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోడేటి చిన్న యాదయ్య,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొందుగుల కొండన్న,నాయకులు పసులాది లక్ష్మయ్య, కంజర్ల ఉప్పలయ్య, పసులాది (బొంబాయి) సోమయ్య, బీరెల్లి నర్సయ్య, కంజర్ల ప్రవీణ్, గాదరి రాజు, కంజర్ల అన్న మయ్య,గాదరి వెంకన్న, కంజర్ల లక్ష్మి నర్సయ్య, గ్రామస్థులు బీరెల్లి కృష్ణ , తదితర లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పంజుగుల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు

**కల్వకుర్తి,జులై 27,నవభూమిన్యూస్:**-కల్వకుర్తి మండలం లోని పంజుగుల్ గ్రామ మండల పరిషత్ పాఠశాలకు చెందిన శ్రీమతి అర్థం ఉమాదేవితన ఉపాధ్యాయ వృత్తి నుండి పంజుగుల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా కల్వకుర్తిలోని పద్మశాలి భవన్లో ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్ మాట్లాడుతూ ఉమాదేవి టీచర్ పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగాతీర్చిదిద్దడం కోసం పాఠశాలలో అహర్నిశలు శ్రమించేదని ఒక మంచి ఉపాధ్యాయురాలని విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు తోటి ఉపాధ్యాయ బృందం కోల్పోతున్నామని,ఉద్యోగ జీవితంలో ఉద్యోగ విరమణ ఒక భాగమేనని తను తన కుటుంబం సంతోషంగా ఆరోగ్యంగా జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో,ఎంఈఓ,కాంప్లెక్స్ హెచ్ఎం,అమ్మ ఆదర్శ కమిటీ,గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు,అర్థం ఉమాదేవి ని,సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్,ఉపాధ్యాయులు,రామేశ్వరయ్య, ఆంజనేయులు, వైడూర్య,మురళి తదితరులు పాల్గొన్నారు.



